గిరీశం: ఏమిటాయ్ మైడియర్ బ్రదరిన్లా వెంకటేశం! లెసన్లు చదవడం మానేసావ్. ఇక్కడో మంత్ వుంటే సట్ ఫూల్ హో జాతా వ్. ఏదీ అచ్చు (తప్పుల) బుక్ తీసికొని 'గాడ్ వర్క్స్' లెసన్ చదువు మరి?

వెంకటేశం: దేర్ ఈజ్ నాట్ యాన్ ఆబ్జక్ట్ ఇన్ క్రియేషన్ వుచ్ డజ్ నాట్ సెర్వ్ యూజ్‌ఫుల్ పర్పజ్.

గిరీ : ఇక విలుపు. క్రియేటివ్ అనగా యేమిటి?

వెంక : క్రియేషన్ అనగా పత్రికలు.

గిరీ : నాన్సెన్స్. నేను పత్రిక పట్టుకొన్నానని అంటున్నావా? మళ్ళీ ఆలోచించి చెప్పు.

వెంక : ఏ మాటకి అర్థం అడిగారండీ?

గిరీ : క్రియేషన్.

వెంక : క్రియేషన్. మీ చేతిలోని పత్రిక చూసి. ఇలాంటి సెక్సు పత్రికలు నేనెప్పుడు చదువుతానా అని ఆలోచనలో పడ్డాను.

గిరీ : వన్ థింగ్ ఎట్ ఏ టైమ్. ఇప్పుడు లెసన్ ఆలోచించు. క్రియేషన్ మీదే లాంగ్ సుత్తి వెయ్యొచ్చు. మన వీధి యెలాగుంది?

వెంక : ఎదురింటి కృష్ణవేణి జడలా పొడవుగా వుంది.

గిరీ : ఏం జి. కె (గర్ల్స్ నాలెడ్జ్) నీది. వృద్ధిలోకి వస్తావు. ఆడ పిల్ల జడ మీద కాము నిఘంటువులో ఓ పద్యం వుంది. నీకు వచ్చునా?

వెంక : రాదు చెప్పండి. హౌమెనీ టైమ్స్ రాయాలి.

గిరీ : కాన్వెంట్ల సంస్కారమా ఇది సరే చెప్తాను. ఒకె సారి రాయి చాలు.

గులాబీవలె మోముగల పడుచు కేలనో
కొత్తిమిర కట్టంత జుట్టుండు
పిరుదులు దాటిన కేశాలు గల కన్నె కెందుకో
ముఖ బింబం బహు ఇబ్బందులు కలిగించు

ఈ వీధిలో ఏముంటవి?

వెంక : పత్రికలు బాడుగ కిచ్చే కొట్టు

గిరీ : నాన్సెన్స్ ఎంతసేపూ పత్రికలేనా? ఏమిటి ఉంటవో బాగా ఆలోచించి చెప్పు?

వెంక : కొళాయి కొట్లాటలు.

గిరీ : దట్ విల్ నాట్ డు. మళ్ళీ ఆలోచించి చెప్పు.

వెంక : అయితే నాకు తెలియదు.


గిరీ : విడియో. ఇంత చిన్న ప్రశ్నకు నీకు జవాబు తెలియదు. వీధిలో కొళాయి కొట్లాటకన్న. వీధి కాల్వలో కంపు కన్నా. విడియోలు చాలా ముఖ్యమైనవి. మనవాళ్ళలో ఒక దుర్మార్గం వుంది. విడియో లంటారు. బ్లూఫిల్మ్‌లంటారు. యథేచ్ఛగా చూడనివ్వరు. అన్యాయం కాదంటావా?

వెంక : తప్పకుండా అన్యాయం.

బుచ్చమ్మ : యేమండీ గిరీశంగారూ! ఉత్త బిత్తల సినిమాలు చూడ్డం పాపం కాదూ?

గిరీ : ఆహా మీ సత్యకాలం చూస్తే నాకు విచారంగా నున్నది. బ్లూఫిలిమ్స్‌ని

# విడియోగిరీశం



బద్వేలి రమేష్

చక్కగా చూడొచ్చని సినీసత్యంలో స్పష్టంగా వుంది. అనంతపురంలో వీడియో (సినీ) ప్రియుల డాటా తీస్తున్నారట. పూర్వకాలంలో ఉత్త బిత్తల నాటికాలుండేవట. వెంకటేశం. ఇంద్ర చరిత్రలో ఇంద్రుడు బ్లూ డ్రామా చూసిన పద్యం చదువు.

వెంక : నాకు రాదు.

గిరీ : ఇంత ముఖ్యమైన పద్యం రాదూ. నోటుబుక్కు తీసికొని రాసుకో. 'ఇంద్రుడు బ్లూ డ్రామా చూసి బుసబుస పొంగెను' చూసావూ ఇంద్రుడే బ్లూ డ్రామా చూసాడు. (బుచ్చమ్మ వేపు) చూశారూ బ్లూ ఫిలిమ్స్ చూడవచ్చును.

బుచ్చ : అయితే మన పెద్దలు బ్లూ ఫిలిమ్స్ చూడవద్దంటారే?

గిరీ : అదంతా సంఘం పాడవుతుందని ఇదయ్యేమాట. బ్లూ ఫిలిమ్స్ ఆడతాయని తెలుసు. పోలీసులు తిరుగుతారు. అయినా పర్ఫెక్టుగా తుడిపెయ్యరు. వారికి పట్టు.... విడుపులుంటాయి. మన కళ్ళ ముందు ఎన్ని ఘోరాలు చూస్తున్నాము. అయినా బ్రతుకు తున్నాము. కనుక కుటుంబం అంతా ఏకంగా విడియో కేఫ్ కెళ్ళి బ్లూ ఫిలిమ్స్ చూసే రోజు రావాలి. బూతు తెలుగుసినిమా చూడగాలేందిబ్లూఫిలిమ్స్ చూస్తే తప్పేంటి? ఆల్‌రైట్ ప్రపంచంలో యింకా ఏమి వస్తువులున్నవి?

వెంక : టి.వి లు.

గిరీ : డామ్ నాన్సెన్స్. ఎంతసేపు టి.వి లు. టిక్స్‌లేనా? బ్లూఫిలిమ్ ఆడియన్స్ వాండ్లు చెయ్యవలసిందేమిటి?

వెంక: ఆ గబ్బు సినిమాలు చూడడం నాలుక తెంప్పుకోవడం.

గిరీ: అది మీ వీధి అబ్బాయిల పని. బ్లూ ఫిలిమ్ ఆడియన్స్ ధైర్యంగా చూడ్డం నేర్చుకోవాలి. స్నేహితులతో కంపెనీ కోసం చూస్తాం అని అబద్ధమాడకుండా తమ కోసం చూస్తామనాలి. అప్పు చేయకుండా చూడగల్గాలి. ఒక వేళ అప్పుచేసినా ఆ అప్పు తప్పక తీర్చాలి. ఇంకా క్రియేషన్‌లో ఏంవుంది?

(70 వ పేజీ చూడండి)

# ఆంధ్రుల సుస్తీ

(నేటి సామాజిక, సాంస్కృతిక, రాజకీయ రభసలపైన విశ్వనాథవారు కొన్ని పద్యాలు వ్రాస్తే ఎలా వుంటాయి? అనే వూహకు ఒక అనుకరణ.)

చ॥ పుడమిని పెక్కు మర్కటులు పుట్టిరి; పెట్టిరి క్రొత్త పార్టిలన్
పొడిచినదేమి లేదు మరి పోకిరి చేష్టలు తప్ప; సిగ్గులన్
విడిచినవారు; దుర్భర విభేద స్వభావ దురాంధ ధోరణిన్
నడిచెడివారు మాకిపుడు నాయకులౌనటె? తెల్గు దేశమా!

మ॥ ఇట పోలీసుల కాఠుకాత వినరాదే? రామపో! యంతటన్
నిట సంసారములున్న వీధిది! మెవో విస్తార ద్రవ్యార్జనా
ఘటనం హస్తమునం దిముడ్చుకొనియెంగాడోలు నీ పేట పా
లిట యేకాగ్రత జూపకుండిరిటు పోలీసులారా! విధిన్!

తే॥ గీ॥ రసపుయమ్ముగ జేయకు రచనొకంటు
విషయమయినను జేయకు వివరణమ్మ
మైన గానియు పఠియింతు రందరదియె
ముద్దులుడిగిన దాని జేపట్టినట్టు!

తే॥గీ॥ పేదివాడికి శ్రమపడి పెండ్లి జేసి
అతని భార్యను గొద్దాలటన్న రీతి
పిచ్చిరాతల పొంతర లచ్చువేసి
బహుమతీయంగ లేదంచు బాధపడను!

తే॥గీ॥ భూతప్రేతాల బూతుల పుస్తకములు!
సూచకమ్ములతోడ పరాచకములు!
పిచ్చి వాసప్త్నప్రేలాపన్న! నిచ్చకములు!
నేటి సగమాంధ్ర జనులకు మేటి కళలు!

ఆ॥వె॥ ఇంత చెడిన జగతి నంత యుద్ధరింప
కంకణమ్ము తాను కట్టుకొనిన
రాముడైన గాని రక్షింపలేడురా!
అఖిలపక్ష మిత్ర ఆంధ్ర పుత్ర!

—జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు

(4 వ పేజీ తరువాయి)

వెంక : ఐ డోంట్ జాంతాహు.

గిరీ : ఆ మధ్య ఒక పల్లెటూళ్ళో వివాహం జరిగితే బంధుమిత్రులు బ్లూ ఫిలిమ్ కేసెట్స్‌ని పెళ్ళికానుకలుగా తెచ్చారట. తర్వాత అవి వేసికొని అందరూ చూసుకొన్నారట. ఆల్‌రైట్ క్రియేషన్ అనే మాటయింది. ఆ సెంటెన్స్ అంతకూ అర్థం చెప్పు.

వెంక: మీరొక మాట చెప్పిన తరువాత చెబుతాను.

గిరీ : ఆల్‌రైట్! ప్రపంచంలో దేవుడు ప్రతి వస్తువునూ ఏదో ఒక ఉపయోగం కొరకు చేసియున్నాడు. భాషలు ఎందుకు పుట్టించాడు?

వెంక : కొట్లాడుకోవడానికి.

గిరీ : రైట్. టి.వి. ఎందుకు చేయించాడు?

వెంక: చూసి వాంతి చేసుకోవడానికి.

గిరీ : ఫెర్‌ఫెక్ట్లీ రైట్. ఆడవాళ్ళ నెందుకు చేశాడు?

వెంక : నవల్స్ రాసి పెట్టడానికి.

గిరీ : నాన్సెన్స్. భర్తని ప్రేమించడానికి. భర్తని మరిచి నవల్స్ అని ఆడవాడు పైవాజ్ఞను అతిక్రమించి పాపం చేస్తున్నాడు.

(అగ్నిహోత్రావధానులు ప్రవేశించును)

అగ్ని : ఏమండి గిరీశం గారూ! మా కుర్రాడికి చదువు చెబుతున్నారూ?

గిరీ : గంట నుండి చెబ్తున్నాను.

అగ్ని : ఏదీ నేను కూడ వింటాను చెప్పండి.

గిరీ : మై డియర్ బాయ్. గాడ్ మేడ్ క్రియేషన్. సృష్టి యెవడు చేశాడు?

వెంక : దేవుడు.

గిరీ : ఫాదర్ ఈజ్ నెక్స్ట్ టు గాడ్. దేవుని తర్వాత ముఖ్యం ఎవరూ? సే ఫాదర్.

వెంక : తండ్రి.

అగ్ని : మొత్తంమీద మీ ఇంగ్లీషు చదువు మంచిదిలాగే వుంది. భాష భేదం గాని మన ముక్కలే వాళ్ళవన్నీ.

గిరీ : వెంకటేశం. దేవుడు సృజించిన ప్రపంచంలో ఏమి వస్తువులున్నవి? సే కోర్స్.

వెంక : వీడియోల్లో ఉత్తబిత్తల చిత్రాలు.

గిరీ : నాన్సెన్స్. సే కోర్ట్స్ (ఇక ఆపేసి నవ్వుకొందాం)

(మహాకవి 'గురజాడ అప్పారావు' గారి 'కన్యాశుల్కం' లో ఓ సన్నివేశం ఆధారంగా....)